కథ

**-పగడాల పాండు యాదవ్**

# రాస్తా క్లియర్ నర్సింగన్న

ఉదయం: 6 గంటలు.

''హలో! నేను 'రాస్తా రోకో నర్సింగన్నని' మాట్లాడుతున్నా! ఇవాళ ఆర్.టి.సి. క్రాస్ రోడ్ దగ్గర మూడు గంటలు రాస్తారోకో చెయ్యాలి. మన లేబరోళ్లని ఓ యాభైమందిని పనులకు వెళ్లొద్దని చెప్పండ్రా!

''అట్నే అన్నా!''

''నేను పెద్దన్న దగ్గర బిజీగా ఉన్న. ఏదో పెద్ద ధర్నాకి ప్లాన్ చేస్తున్నాడు. నేను ఇవాళ ఇక్కడే ఉంటాను. ఈరోజు పొద్దున 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ధర్నా. ఒక్క బస్సు కదలడానికి వీలులేదు జాగ్రత్త! ధర్నా అయిపోగానే ఒక్కొక్కరికి వంద రూపాయలు. బావర్చిల బిర్యాని పొట్లం, రెండు సీసాల కల్లు.... అంతా అర్థమైంది గదరా!''

''అయ్యిందన్నా!''

పెద్దన్న పార్టీ ఆఫీసు తెలుసుగదరా... సికింద్రాబాద్‌ల. అక్కడ 'గోపాలం సార్' అని క్యాషియర్ ఉంటాడు. అన్న చెప్పిండని పది వేలు, పార్టీ జెండాలు తీసుకోండి. మస్తుగా మజా చేసుకొండి. దిష్టిబొమ్మ కాల్చడం మర్చిపోకండ్రోయ్.''

''అన్నా.... పోలీసోళ్లు....''

''ఏందిరా... కొత్తగా మాట్లాడుతున్నావు. ఏదైనా ప్రాబ్లం వస్తే, అన్నకు, నాకు ఫోన్ చెయ్యండి. అన్నీ అన్న చూసుకుంటాడు.''


''సరే అన్నా!... నమస్తే!''

★ ★ ★

ఉదయం: 9 గంటలు.

స్థలము: ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్.

జీవనదిలా పారే ట్రాఫిక్. ఎవరి హడావుడి వారిది. చిన్నా చితక ఉద్యోగ, వ్యాపారస్తుల నుండి కోటీశ్వరుల దాకా... 'కీ' ఇచ్చిన మర బొమ్మల్లా ఉరుకులు పరుగులు.



అకస్మాత్తుగా ఓ యాభై మంది పార్టీ జెండాలు చేబట్టి, పెద్ద పెద్దగా అరుస్తూ క్రాస్ రోడ్ మధ్యలోకే వచ్చి కూర్చున్నారు. ప్రయాణీకులతో వాగ్యుద్ధం... పోలీసుల నిస్సహాయత... వెరసి కొన్ని కిలోమీటర్ల వరకు ట్రాఫిక్ జాం.

12 గంటలకు దిష్టిబొమ్మని కాల్చి ఆనందంగా బిర్యాని పొట్లాల కోసం పరుగు తీశారు అమాయక లేబర్.

''ఈ ధర్నా ఎవరి కోసం?'' ఎవరో విలేకరి లేబరోళ్లని అడిగాడు.

''ఏమో... మాకేం తెలుసు'' అంటూ పరుగుతీశారు కల్లు దుకాణం వైపు.

ఈ ధర్నా సమయంలో ఎండకు సొమ్మసిల్లిన వాహనదారులెందరో? ట్రాఫిక్‌లో ఇరుక్కొని సమయానికి స్కూళ్లకు, ఆఫీసులకు, మీటింగులకు వెళ్లలేని వాళ్లెందరో!

''ఈ రోజు నా పరీక్ష రాయలేకపోయాను'' ఒక విద్యార్థి బాధ.

''మా బాస్ నా ఉద్యోగం తీసివేయడం ఖాయం'' ఒక చిరుద్యోగి ఆవేదన.

''నా బిజినెస్ క్లయింట్స్ వెళ్లిపోయి నాకు లక్ష నష్టం'' ఒక బిజినెస్ మాగ్నెట్ ఆక్రందన.

''నా రైలు వెళ్లిపోయి ఉంటుంది'' ఒక ప్రయాణికుడి దుఃఖవాక్యం. ట్రాఫిక్ క్లియర్ అయ్యేసరికి సాయంత్రం అయ్యింది.

★ ★ ★

కొద్ది రోజుల తర్వాత...

స్థలం: విజయవాడ హైవే.
సమయం: ఉదయం 6 గంటలు.

ఒక రోజు ధర్నా

కారణం: పెద్దన్న అనబడే ఎం.ఎల్.ఏ.వెంగళప్ప... అతని తమ్ముడు మంగళప్పకి రంగురాళ్ల కాంట్రాక్ట్ ఇవ్వనందుకు.

'రాస్తారోకో నర్సింగ్' తన వంద మంది అనుచరులతో వచ్చి రోడ్డుపై బైఠాయించాడు. వంటా వార్పు అన్నీ రోడ్డుపైనే. ఎక్కడి వాహనాలను అక్కడ ఆపేశారు. రోడ్డుపైనే వండు కొని తినడం, విశ్రమించడం. యువ కులైతే రోడ్డుపైనే ఆడుకోవడం. ముసలివాళ్లు కునుకు తీయడం లేదా పేకాట.


మరికొంత మంది ఎం.ఎల్.ఎ.లు రావ డంతో రోడ్డు మరింత పసందుగా మారింది. లారీలు, బస్సులు, ద్విచక్ర వాహనాలు కిలోమీ టర్ల వరకు జాం.

ఇంతలో ఏడుపులు, పెడబొబ్బలు. ఒక స్త్రీ ఏడుస్తూ పరిగెత్తుకుంటూ వచ్చి నర్సింగ్ కాళ్లపై పడి ''అన్నా! ఒక్కగానొక్క కొడుకన్నా! వేయి దేవుళ్లకు మొక్కుకుంటే పుట్టినోడన్నా. ఆడికి గుండెజబ్బు. కాస్త దోవిస్తే వెళ్లిపోతాం''




## ఆమె కారణమా?

యువనటుడు శివబాలాజీ 'మా అశోగ్గాడి ప్రేమ కథ' సినిమాతో తెరపైకి వచ్చి 'ఆర్య' సినిమాతో జనాల్ని ఆకట్టుకున్నాడు. క్రమంగా బిజీ అవుతున్నాడు అనుకుంటున్న సమయంలో సింధు తులానీతో అతని ఎఫైర్ ఇండస్ట్రీలో జనాలకి చర్చనీయాంశం అయింది. ఆమెతో సన్నిహితంగా వుంటూ కెరీర్‌ని నిర్లక్ష్యం చేస్తు న్నాడంటున్నారు. వీళ్లిద్దరి 'దోస్తీ'లో నిజానిజాల మాట ఎలా వున్నా నిప్పులేనిదే పొగరాదు కదా అంటున్న వాళ్లూ లేకపోలేదు. ఏదేమైనా ప్రేక్షకుల్ని ఆకట్టుగల యువనటులు ముఖ్యంగా విలన్‌ల కొరత తెలుగులో వుండగా శివబాలాజీ కెరీర్‌పై అంతగా దృష్టి సారిం చడం లేదనే వార్తలు రావడం విచారకరమే!



కాస్త జాలి గుండె కలిగిన నర్సింగ్ అంబు లెన్స్ వైపు పరుగుతీ శాడు. పిల్లవాడు అంబు లెన్స్‌లో గిలగిల తన్ను కుంటున్నాడు.

''గంట లోపల హాస్పిటల్‌లో చేర్చక పోతే నేనేం చెయ్యలేను. పిల్లవాని ప్రాణానికి ప్రమాదం. కాస్త దయ తలచి ఈ ఒక్క అంబు లెన్స్‌ని పోనివ్వండి'' డాక్టర్ అర్థింపు.

నర్సింగ్‌కు దిమ్మది రిగింది. ఎందుకంటే ఎటు చూసిన కను చూపు మేర వరకు ట్రాఫిక్ జాం. వేరే దారి లేదు. ఒక్కటే మార్గం

''ట్రాఫిక్ క్లియర్ చేస్తే పిల్లవాడు బ్రత కొచ్చు.''

వెంటనే పెద్దన్న దగ్గరకు వెళ్లి విషయం చెవిన వేశాడు.

''ఓరి నర్సింగ్! ఈ జాలి, దయ చూపితే దేశంలో మనం మిగలంరా! అయినా ఎంతమంది చస్తే అంత సింపతీ. మన పేరు సెంట్రల్ వరకు వినబడి... దెబ్బకే సి.యం. మన వాడికి కాంట్రాక్ట్ ఇవ్వాలి. అన్నీ ఆళ్లే తిన్నాక మనకేం మిగులుతాదిరా... చిప్ప'' అన్నాడు పెద్దన్న.

పాలవాళ్లు, కూరగాయల వాళ్లు ఎంత బ్రతిమిలాడినా పెద్దన్న విన లేదు. పై నుంచి మండే ఎండ. చుక్క నీరు లేదు తాగడానికి. జనం పిచ్చెత్తిపోయారు. ఇంతలో 'పిల్ల వాని మరణవార్త' అంతే! జనం ఒక్కసారిగా చేతికి దొరికిన రాళ్లు, కర్రలు, చెప్పులు.. పట్టుకొని పెద్దన్న టెంటుపై పడ్డారు. గుండె జబ్బుతో అంబులెన్స్‌లో చనిపో యిన పిల్లవాని తండ్రి దీనికి నాయ కత్వం వహించాడు.

జనం విరుచుకుపడి దొరిన లీడ ర్లను దొరికినట్లు దేహశుద్ధి మొదలె ట్టారు. అంతా హాహాకారాలు... తలలు పగిలాయి. రక్తం చిందింది.

ఇంతలో ఎం.ఎల్.ఎ., పెద్దన్నల ప్రైవేటు, గవర్నమెంట్ సెక్యూరిటీ గార్డులు పై ఆఫీసర్లకి ఫోన్ చేశాడు. అక్కడి నుండి సాను కూల సంకేతం అందగానే 'ఫైర్' అని అరిచారు.

అంతే ఫైర్ ఓపెన్ చేశారు. విచక్షణా రహి తంగా విరుచుకుపడిన బుల్లెట్లు, ప్రజలంతా చెల్లాచెదురయ్యారు. రక్తంతో రోడ్డు ఎర్రరంగు పులుముకుంది. నలుగురు మరణించారు. ఇరవై మంది వరకు తీవ్రంగా గాయపడ్డారు.

పెద్దన్న, ఎం.ఎల్.ఎ.లు అంగరక్షకుల సాయంతో 'సేఫ్'గా తప్పించుకున్నారు. భర్తను, కొడుకుని ఒకేసారి కోల్పోయిన ఆ స్త్రీ. ఇంకా ఎందరో ఆర్తనాదాలతో ఆ హైవే ప్రతిధ్వనిం చింది.

ఆ 'పిల్లవాని' మరణం నర్సింగ్‌ని చాలా కాలం వెంటాడింది.

''ఆ పిల్లవాడు అచ్చంగా తన కొడుకు లాగే ఉన్నాడు'' అని అనుకునే వాడు.

★ ★ ★

''నమస్కారం సార్! నేను 'జనసేవ' సమితి నుండి వస్తున్నాను. మీ పేరు 'రాస్తారోకో


నర్సింగే కదా!''

అవునన్నట్లు తలపాడు నర్సింగ్.

''సార్! మీరు రాస్తారోకోల ద్వారా ప్రజలకు ఇబ్బంది పెట్టే నాయకులకు సహకరించడం మానెయ్యాలి.''

''సిటీలో నా లాంటి వాళ్లు వంద మంది ఉంటారు. నేను మానేస్తే వాళ్ల దగ్గరకు వెళతారు.''

''సిటీలో పెద్ద రాస్తారోకో కాంట్రాక్టర్ మీరే సార్. మీరు మానేస్తే మా 'జనసేవ' తరపున వాళ్లని ఆపేందుకు ప్రయత్నిస్తాం.''




''నన్ను నమ్ముకొని, రాస్తారోకోల మీద బ్రతికే నా బస్తీ జనానికి అన్యాయం చేయలేను.''

''వాళ్లందరికీ ఏదైనా పని ఏర్పాటు చేస్తాం. రాస్తారోకోల వల్ల దేశానికెంతో నష్టం.''

''ఎలా?''

''ఉదయం పాలు, కూరగాయలు, పేపరు నుండి ఆఫీసులో పనిచేసుకునే ప్రైవేటు, ప్రభుత్వ ఉద్యోగుల వరకు అందరికీ నష్టమే! పాలు అందక ఒకరు, పాలు పాడై మరొకరు. ఆఫీసుల్లో కొన్ని వేల మంది వేల పని గంటలు నష్టం. అది దేశ ఆర్థిక వ్యవస్థపై భారం. బస్సుల, మోటారు వాహనాల పెట్రోలు వ్యర్థం. వాతావరణ కాలుష్యం. రైల్వేలలో బస్సులలో, విమానాలలో రిజర్వేషన్ చేయించుకున్న వాళ్లు వాటిని అందుకోలేక... పనులు సరిగా చేసుకోలేక. . మొన్నటి సంఘటన... ఒక మ్మాయి ఊరి నుండి వాళ్ల అన్నని కలవడానికి వచ్చింది. బస్ స్టేషన్‌లో ఉన్నానని ఫోన్ చేసింది. వాళ్ల అన్నయ్య ట్రాఫిక్ జాంలో ఇరుక్కొని, సమయానికి రాలేదు. రాత్రి అయింది. అల్లరి మూకలు ఆ అమ్మాయిని ఎత్తుకుపోయి మాన భంగం చేయబోయారు. సమయానికి మా స్వచ్ఛంధ సంస్థ, పోలీసుల వల్ల తను బ్రతికింది. మొన్న గుండెజబ్బుతో చనిపోయిన పిల్లవాని తల్లి, భర్త, కొడుకు చావుకు మీరే కారణమని శాపనార్థాలు పెడుతూ నిన్ననే ఆత్మహత్య చేసుకుంది. ఇలాంటివి ఎన్నో....''

''ఆపండి!'' అరిచాడు నర్సింగ్... అతని కళ్లల్లో కన్నీరు. ''ఇంక ఈ దందా ఆపేస్తా''నని మాటిచ్చాడు.

నర్సింగ్, భార్య, తల్లి కూడా చెప్పడంతో అతను మారిపోయాడు.

★ ★ ★

కొద్ది రోజుల తర్వాత పెద్దన్న నుండి ఫోన్.

''నేను ఇక ఈ పని మానేద్దామనుకుంటున్నానన్న''

ఆ వెంటనే పెద్దన్న స్వయంగా నర్సింగ్ ఇంటికొచ్చి ఎంతో బ్రతిమిలాడాడు. 'జనసేవ' స్వచ్ఛంధ సంస్థ ఎవర్నీ వెళ్లనీయకుండా చేసింది. మా వాడికి సి.యం. కాంట్రాక్ట్ ఇవ్వడం లేదు. ఇదే ఆఖరుసారి. పెద్దన్న ఎంతో ఆవేదనతో అన్న మాటలకు నర్సింగ్ కరిగిపోయాడు. భార్య, కొడుకు, తల్లి పెళ్లికి వెళ్లారు బంధువుల ఊరికి. మూడు రోజుల వరకు రారు. తను ఒంటరి.



కాస్త టైం పాస్ అవుతుంది. కాస్త చిల్లర రాలుతుంది.

''సరే'' అన్నాడు.

పెద్దన్న ఆనందానికి అవధులు లేవు.

★ ★ ★

స్థలం: విజయవాడ హైవే.


సమయం: మధ్యాహ్నం.

నిప్పులు కురిసే ఎండ. కొన్ని కిలోమీటర్ల వరకు ట్రాఫిక్ జాం. నర్సింగ్ ఒక్క వాహనాన్ని పోనివ్వకుండా పెద్ద పెద్ద రాళ్లు. ముళ్ల కంచె ఏర్పాటు చేశాడు.

''ఈ రోజు ఎంత మంది చచ్చినా సరే! నా తమ్ముడికి కాంట్రాక్ట్ ఇచ్చేవరకు ఒక్క వాహనం కదలడానికి వీలు లేదు'' పెద్దన్న ఆజ్ఞ.

ఇంతలో నర్సింగ్ సెల్‌కి ఫోన్. ''అన్నా! వదిన, అమ్మ, చిన్నోడు ఇంకా మన బస్తీల పది మందికి ఒకటే విరోచనాలు, వాంతులన్నా''

''ఎక్కడున్నార్రా'' నర్సింగ్ అరిచాడు.






''విజయవాడ హైవే ట్రాఫిక్ జాంలో ఇరుక్కున్నాం అన్నా! అందరం లారీలో ఉన్నమన్న.''

నర్సింగ్ ఒక్క ఉదుటున పరిగెత్తి ఎంతోసేపు వెదికి లారీ చేరుకున్నాడు.

అప్పటికే చెమటతో తడిసి ముద్దయిపోయాడు.

''ఏమయిందిరా?'' అరిచాడు నర్సింగ్.

''పెళ్లి అయిపోయాక, అందరం అన్నం తినడానికి కూర్చున్నాం. అంతకుముందే కొంత మంది స్వీట్లు తిన్నారు. అందులో ఏదో కలిసింది. ఒకటే విరోచనాలు, వాంతులు. ఫుడ్ పాయిజన్.. వీళ్లని అర్జెంటుగా పెద్దాసుపత్రికి తీసుకెళ్లాలి. మా చుట్టుపక్కల అన్నీ చిన్న ఆసుపత్రులే'' చెప్పాడు ఆ ఊరి డాక్టర్.

నర్సింగ్ తన ఏకైక కొడుకుని, తల్లిని, భార్యని, బస్తీ వాళ్లను చూసి గుండె పగిలిపోయింది. పై నుంచి ఎండ. విపరీతమైన వాంతులు. మనుషులని గుర్తుపట్టడం లేదు వారు.

నర్సింగ్ పరిగెత్తి పెద్దన్న కాళ్లు పట్టుకున్నాడు. పెద్దన్న అతని మద్దతుదారులు ''పసేమిరా'' అన్నారు.

అంతే! నర్సింగ్ ఉగ్ర నరసింహుడే అయ్యాడు లాఠీలు చేబట్టి నర్సింగ్, అతని అనుచరులు, జనాలు అందరూ కలిసి దొరికిన వాడిని దొరికినట్లు చితకబాదారు. రోడ్డుకు అడ్డంగా ఉన్న రాళ్లన్నీ తీసివేసి, ముళ్లకంచె తొలగించి ట్రాఫిక్ క్లియర్ చేసేలోపే నర్సింగ్ తల్లి, తర్వాత కొడుకు, తర్వాత భార్య మరికొంత మంది బస్తీ వాళ్లు చనిపోయారు. భూమి పగిలి ఆకాశం కూలినట్లనిపించి అక్కడే కుప్పకూలిపోయాడు నర్సింగ్.

★ ★ ★

ఎక్కడ ట్రాఫిక్ జాం అయినా సరే... ఒక నడివయస్కుడు అక్కడ ప్రత్యక్షమవుతాడు. చేతిలో లాఠీ, పెరిగిన గడ్డం, మాసిన గుడ్డలతో ట్రాఫిక్ జాం చేసే వాళ్లని తరిమి తరిమి కొడతాడు. రాజకీయ నాయకులు ఎన్ని చెప్పినా అతడు వినడు. ఎన్నోసార్లు అరెస్టు అయ్యాడు. అయినా అతని ప్రవర్తన మానలేదు. అతన్నే 'నర్సింగ్' అని అనుకుంటున్నారు.

★ ★ ★

ఎక్కడ ట్రాఫిక్ జాం జరిగినా ప్రజలు జపించే ఒకే మంత్రం ''ట్రాఫిక్ క్లియర్...నర్సింగన్న ఎక్కడ?''

''రాస్తా క్లియర్ నర్సింగన్న ఎక్కడ?''

☆

## సోయగాల మాళవిక

**గ్లామరస్ స్టార్‌గా మాళవికకి బాగానే గుర్తింపు వుంది. తెరపై అందచందాలు ఆరేయడంలో పెద్దగా మొహమాటాలు లేని మాళవిక ఇటీవలే ముంబాయికి చెందిన ఓ ఇండస్ట్రియలిస్టుని పెళ్లాడిన సంగతి తెలుసు కదా! పెళ్లి తర్వాత సినిమాలకు గుడ్‌బై చెప్పకపోవడమే కాకుండా 'నేను సినిమాల్లో కంటిన్యూ కావడం మావారికి ఇష్టమే' అని సెలవిస్తోందిట. పైగా గతంలోలానే 'గ్లామరస్' పాత్రలు ధరించడానికి సైతం ముందుకొస్తోందిట. మనీయా మజాకానా!**